క్లుప్తంగా

ప్రకృతి వ్యవసాయం శ్రేయస్కరం



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ అధికారులు

పాములపాడు: ప్రకృతి వ్యవసాయం శ్రేస్కరమని, అధిక దిగుబడులు వస్తాయని జిల్లా జలవనరుల కేంద్రం ఏఓ హేమలత, మండల వ్యవసాయాధికారి ఫణీశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని యర్రగూడూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమం వారు నిర్వహించారు. ఈ సందర్భంగా మినుము పంటను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులను నిర్ణీత మోతాదులోనే వాడాలని సూచించారు. కార్యక్రమంలోవ్యవసాయ సహాయకులు సాజిద్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

ఎం.లింగాపురంలో క్రికెట్ పోటీలు



క్రికెట్ పోటీలను ప్రారంబిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ఎం.లింగాపురంలో శుక్రవారం శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ పోటీలను ప్రారంబించిన సర్పంచ్ మారెన్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు యం.రవి, జి.చిన్న, దాసు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



స్టడీమెటీరియల్ అందుకున్న విద్యార్థులతో సింగిల్‌విండో మాజీ చైర్మన్, ప్రిన్సిపాల్

పాములపాడు: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సిద్ధిస్తుందని సింగిల్ విండో సొసైటీ మాజీ చైర్మన్ ఆళ్లగడ్డ హరిసర్వోత్తమరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడమే ధ్యేయంగా చదవాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు రాజు, అశోకరత్నం, రవీంద్ర, విజయభాస్కర్, భాగ్యమ్మ, లక్ష్మణస్వామి, గంగరాజు, రత్నప్రభ, వార్డు సభ్యుడు మద్దిలేటి, మాజీ పీఎంసీ జలాల్‌సా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహకాలు



మామిడి రైతుతో మాట్లాడుతున్న తేజశ్విని

జూపాడుబంగ్లా: ఉద్యాన పంటలసాగుకు అందజేస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హార్టికల్చర్ అధికారిణి తేజశ్విని తెలిపారు. మండల పరిధిలోని తంగడంచలో సాగైన ఉల్లి, మామిడి పంటలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ మామిడి, జామ, దానిమ్మ, డ్రాగన్‌ఫ్రూట్, చీని, నిమ్మ వంటి పంటలను డ్రిప్ పద్ధతిలో సాగుచేసుకొనే రైతులకు ఎకరాకు 40శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

చాగలమర్రి: మండలంలోని ముత్యాలపాడు పంచాయతీ మజరా గ్రామమైన ఎం.తండాలో శుక్రవారం ఉదయం బుక్కె పోటేనాయక్‌పై అదే గ్రామానికి చెందిన శివరాం నాయక్ మంచం కోడెతో దాడికి పాల్పడ్డాడు. కుడి చేతికి తీవ్ర గాయం కావడంతో కడపలోకి ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చాగలమర్రి పోలీసులు కేసు నమోదు చేశారు. బైక్ విషయంలో గొడవ జరగడంతో దాడి జరిగినట్లు హెడ్ కానిస్టేబుల్ శంకర్ తెలిపారు.

రేపు కబడ్డీ ఎంపిక పోటీలు

ఆదోని సెంట్రల్: కర్నూల్ అవుట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 22న జూనియర్ బాలబాలికల రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు జరుగుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.సుభకర్, జాయింట్ కార్యదర్శి అమర్ ప్రకాశ్ శుక్రవారం తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ఉదయం 9 గంటలకు స్టేడియంకు రావాలన్నారు. 12.01.2005 తర్వాత జన్మించిన వారు అర్హులని, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలన్నారు. ఉత్తమ ప్రతిభ చూపి ఎంపికైన వారికి జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు కర్నూలులో కేఈ ఫామ్ హౌస్ గ్రౌండ్‌లో 50వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఉంటాయని తెలిపారు. అలాగే నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు జనవరి 8 నుంచి 11వ తేదీ వరకు హరిద్వార్‌లో జరుగుతాయని చెప్పారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి



రిబ్బన్ కట్ చేసి శిక్షణను ప్రారంభిస్తున్న డీఎస్పీ రామాంజినాయక్



జెండా ఊపి రన్నింగ్ రేస్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ రామాంజినాయక్

ఆత్మకూరు: పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ రామాంజినాయక్ సూచించారు. కానిస్టేబుల్ పోస్టుల నియామకానికి ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలకు శుక్రవారం కళాశాలలోని మైదానంలో ఉచిత శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈనెల 30 నుంచి దేహదారుఢ్య పరీక్షలు ఉంటాయన్నారు. ఈలోపు పోలీసు అధికారులు ఇచ్చే శిక్షణలో రాటుదేలాలన్నారు.

అనంతరం శిక్షణకు హాజరైన 31 మంది పురుష, ఆరుగురు మహిళా అభ్యర్థులకు 100 మీటర్లు, 1,600 మీటర్లు, లాంగ్‌జంప్ విభాగాలలో పరీక్షించి పలు సూచనలు చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సీఐ రాము పాల్గొన్నారు.

గడువు ముగిసిన సిలిండర్లతో జాగ్రత్త



బండిఆత్మకూరు: కాలం చెల్లిన గ్యాస్ సిలిండర్‌ను వినియోగించడం ప్రమాదకరం. నిత్యం వంటగదిలో ఉపయోగించే గ్యాస్ సిలిండర్‌కు గడువు ఉంటుందన్న విషయం చాలా మందికి తెలియదు. వాటిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. సిలిండర్‌లపై గుర్తించిన గడువు తేదీలోపు వాడితే ఉత్తమం. కాలం చెల్లిన సిలిండర్‌లను వాడటం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటున్నాయని నిపుణులు చెబుతున్నారు. కాలం చెల్లిన తేదీని గుర్తించడం ఎలాగో తెలుసుకుంటే పెద్ద ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. సిలిండర్‌పైన ఉండే రింగ్‌కు కింద భాగంలో గడువు తేదీని ముద్రించి ఉంటుంది. ఏడాదిలోని 12 నెలలను నాలుగు భాగాలుగా విభజించి ప్రతి మూడు నెలలకు ఒక ఆంగ్ల అక్షరం చొప్పున రాసి ఉంటుంది. ఆంగ్ల భాషలోని నాలుగు అక్షరాలు ఏబీసీడీ అని వ్యవహరిస్తారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు ఏతో, ఏప్రిల్, మే, జూన్ నెలలను బితో, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలను సీతో, అక్టోబర్, నవంబర్ డిసెంబర్ నెలలను డీతో గుర్తిస్తారు. ఉదాహరణకు సిలిండర్‌పై బి-20 అని రాసి ఉంటే 2020 జూన్ వరకు మాత్రమే వినియోగించాలని తెలుసుకోవాలి. ఖాళీ సిలిండర్లను తయారీదారులు తమ వద్ద రికార్డులలో లేని బ్యాచ్ నంబర్ల ప్రకారం ఏడేళ్ల దాటిన వాటిని డీలర్ల నుంచి వెనక్కు తెప్పించుకొని పరీక్షించి, నాణ్యత లేని సిలిండర్‌లను పక్కన పెట్టేస్తారు. ఖాళీ సిలిండర్‌కు కూడా గరిష్ట కాల పరిమితి ఉంటుంది. అయితే ఇది వినియోగదారులకు సంబంధం లేదు. ఆ నెల దాటితే సిలిండర్‌కు కాలం చెల్లిందని తెలుసుకొని దూరం పెట్టాలి.

పురుగు మందు దుకాణాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ పవన్ కుమార్

వెలుగోడు: మండలంలోని ఎరువు, పురుగు మందు దుకాణాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తనిఖీ చేశారు. శ్రీసాయి లక్ష్మీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, స్టార్ అగ్రో ఏజెన్సీస్ దుకాణాల రికార్డులు తనిఖీ చేశారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించని శ్రీ వీరబ్రహ్మేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణంలోని రూ. 4 లక్షల విలువ చేస్తే 912 కేజీల పురుగు మందుల విక్రయాలను నిలిపేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువు, పురుగు మందులు విక్రయించాలని, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణం వద్ద సూచిక బోర్డులో స్టాక్ వివరాలను ప్రదర్శించాలన్నారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే షాపు లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఏఓ వెంట వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, నాగలింగం ఉన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

నందికొట్కూరు: ప్రముఖ న్యాయవాది దివంగత వెంకటరెడ్డి ఇంటి ఎదుట ఓ మహిళా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన దివంగత న్యాయవాదికి సంగయ్యపేటకు చెందిన నిర్మల అప్పు ఇచ్చింది. న్యాయవాది చనిపోవడంతో కుటుంబ సభ్యులను తాను ఇచ్చిన డబ్బును తిరిగి అడుగగా ఇస్తామని చెప్పుకుంటు వచ్చారు. చివరి ఇచ్చేది లేదు.. ఏమీ చేసుకుంటావో చేసుకో అని తేల్చిచెప్పడంతో బాధిత మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని మహిళను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు చికిత్సలు చేస్తునట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మహిళ ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి విచారణ చేస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

మద్యం విక్రేతల అరెస్ట్



సారా, కర్ణాటక మద్యాన్ని చూపిస్తున్న ఎక్సైజ్ సీఐ

డోన్ రూరల్: అక్రమంగా నాటుసారా, మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి తెలిపారు. పట్టణంలోని ఆ శాఖ కార్యాలయంలో శుక్రవారం వివరాలు వెల్లడించారు. డోన్, ప్యాపిలి మండలాల్లో దాడులు నిర్వహించామని తెలిపారు. డోన్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బోయ సురేష్, ప్యాపిలి మండలం డి.రంగాపురం గ్రామానికి చెందిన మేడసారి శివశంకర్‌ను అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి కర్ణాటక మద్యం 192 టెట్రా ప్యాకెట్లు, 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అలాగే 1800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి ఒక మోటర్ సైకిల్‌ను సీజ్ చేశామన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఎస్ఐలు సోమశేఖర్‌రావు, దౌలత్‌ఖాన్, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, సుధాకర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ రంగస్వామి, ఉమాకాంత్‌రెడ్డి ఉన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

బొమ్మలసత్రం: నంద్యాల ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాణ్యం మండలం సుగాలిమెట్ట గ్రామ శివారులో శుక్రవారం దాడులు నిర్వహించి 700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సీఐ కృష్ణమూర్తి తెలిపిన వివరాల మేరకు.. సుగాలిమెట్ట కొండ ప్రాంతంలో నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారంతో సిబ్బంది దాడులు నిర్వహించారన్నారు. నాటుసారా తయారు చేసేందుకు సిద్ధంగా ఉంచిన బెల్లపు ఊటను ధ్వంసం చేశారన్నారు. అలాగే గడివేముల మండలం తిరుపాడులో నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. దాడుల్లో ఎస్ఐలు బ్రహ్మయ్య, శ్రీనివాసులు సిబ్బంది రమణ, ప్రకాష్, విజయుడు, సుధాకర్, ఫరూక్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి



కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఫొటోలకు నిప్పంటిస్తున్న నాయకులు

నందికొట్కూరు: పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను హేళన చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని ఏఐకేఎం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం అమిత్ షా ఫోటోలకు సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు నిప్పుటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుండా చేయాలని బీజేపీ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బీజేపీ పడుతున్న కుట్రలను తిప్పి కొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బీబీ, లక్ష్మీదేవి, షేక్షావలి, సోమన్న, మస్తాన్‌వలి, కేశాలు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పగిద్యాల: పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురించి అవహేళనగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కన్వీనర్ పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను అవమానించిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు హుసేనమ్మ, బాబు, తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్రమంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ మండల కన్వీనర్ కర్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం అంబేడ్కర్, ఐలమ్మ విగ్రహాల సర్కిల్‌లో ఆయన మాట్లాడారు. అమిత్‌షా అంబేడ్కర్‌ను కించపరిచేలా మాట్లాడి దేశప్రజల మనోభావాలను దెబ్బతీసేలా చేశారన్నారు. కార్యక్రమంలో రాము, గఫూర్, రవి, స్వాములు, దాసు, శేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వెలుగోడు: వెలుగోడు పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవీంద్ర నాయక్ తెలిపారు. అన్ని సబ్ స్టేషన్‌లలో మెయింటెనెన్స్ పనుల నేపథ్యంలో ఉదయం 9 నుంచి రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండదని,వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పాములపాడు: స్థానిక వివేకానంద విద్యావిహార్‌హైస్కూల్‌లో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, కరుణ కలిగి ఉండాలని జీసస్ సూచించారన్నారు.క్రిస్మస్ విశిష్టతను వివరించే నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

26న ఉమ్మడి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

మిడుతూరు: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని 26వ తేదీన ఉమ్మడి (తెలంగాణ, ఆంధ్ర) రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను మండల పరిధిలోని చౌట్కూరు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలుగు బాప్టిస్టు సంఘం సభ్యులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి క్రీడాకారులు రూ. 500 ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. విజేత జట్లకు వరసగా రూ 30 వేలు, రూ. 20 వేలు, రూ. 10 వేలు, రూ. 5 వేలు చొప్పున బహుమతులు అదజేస్తామన్నారు. వివరాలకు 9603669739, 9652191904 సంప్రదించాలని సూచించారు.

రోడ్లు, కల్వర్టులు నాణ్యతగా నిర్మించండి

జూపాడుబంగ్లా: మండలంలోని తాటిపాడులో నిర్మిస్తున్న సిమెంటు రోడ్లు, కల్వర్టు నిర్మాణాలను శుక్రవారం ఎంపీడీఓ గోపికృష్ణ పరిశీలించారు. నాణ్యత పాటించాలని ఈసందర్భంగా కాంట్రాక్టర్ శ్రీనివాసగౌడుకు తహసీల్దార్ సూచించారు. అదేవిధంగా సచివాలయాన్ని తనిఖీ చేశారు. జేఎల్ఎం సురేష్ మూడు మాసాల నుంచి రిజిస్టర్‌లో సంతకాలు చేయడం లేదని తెలుసుకున్న ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో ఏఈకి ఎంపీడీఓ ఫిర్యాదు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్‌సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీఓ తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి తిప్పన్న, చంద్రశేఖర్, కృష్ణారెడ్డి ఉన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

మహానంది: మహానందిలోని పార్వతీపురం కాలనీకి చెందిన రవికుమార్ నుంచి 22 అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బెల్టుషాపులపై సమాచారం అందించాలని, పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

కేంద్రమంత్రి వ్యాఖ్యలకు నేడు నిరసన

ఆత్మకూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు గానూ శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.

సదరం క్యాంపులు ఏర్పాటు చేయాలి

ఆత్మకూరు: సదరం క్యాంపులను రెవెన్యూ డివిజన్ స్థాయిలోనే ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు జవహర్‌నాయక్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శారీరక అంగవైకల్యం కలిగిన వారు, మతిస్థిమితం లేనివారు, అంధత్వం, మూగ, వినికిడి తదితర శారీరక వైకల్యం కలిగిన వారిని సదరం క్యాంపునకు దూర ప్రాంతాలకు తీసుకెళ్లడం కుటుంబ సభ్యులకు కష్టమవుతుందన్నారు. అధికారులు స్పందించి మానవతా దృక్పథంతో డివిజన్ స్థాయిలోనే సదరం క్యాంపులను ఏర్పాటు చేయాలని కోరారు.

మందుబాబుకు జైలు శిక్ష

బండిఆత్మకూరు: మండల పరిధిలోని ఎరుకల కాలనీకి చెందిన ఆనంద్‌కు నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డి గారి రాంభూపాల్ రెడ్డి 5 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. ఆనంద్ మద్యం తాగి వీధుల్లో కత్తి పట్టుకొని తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుండటంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. యువకుడిని అరెస్ట్ చేసి నంద్యాల సెకండ్ క్లాస్ జడ్జి ఎదుట హాజరు పరచగా విచారణ అనంతరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారని ఎస్ఐ తెలిపారు.

నేడు మాజీ సీఎం వైఎస్ జగనన్న పుట్టిన రోజు వేడుకలు



మాట్లాడుతున్న డాక్టర్ దార సుధీర్

నందికొట్కూరు: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దార సుధీర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిపై బీఆర్‌ఆర్ నగర్ సమీపంలోని ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద మాజీ సీఎం వైఎస్ జగనన్న పుట్టిన రోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తామన్నారు. ఉదయం 11 గంటలకు జగనన్న పుట్టినరోజు వేడుకలు ప్రారంభమవుతాయని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు మాజీ సీఎం జన్మదిన వేడుకలు

ఆత్మకూరు: శ్రీశైల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆత్మకూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి, సయ్యద్‌మీర్ తెలిపారు. ఉదయం 9:30 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయని, శిల్పా భువనేశ్వర్‌రెడ్డి హాజరవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిచ్చి జగనన్న జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



రైతుల నుంచి వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు



మీర్జాపురంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న అధికారులు

మిడుతూరు: మండల పరిధిలోని చౌట్కూరు గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై ఏడుగురు రైతులు వినతి పత్రాలు అందజేశారని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మదార్ సాహెబ్, మండల సర్వేయర్ కృష్ణుడు, ఆర్ఐ జహంగీర్ బాషా, వీఆర్వో ఖాజాహుసేన్, రైతులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: మండలంలోని తూడిచెర్లలో శుక్రవారం సర్పంచ్ బాలమద్దిలేటి అధ్యక్షతన తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామానికి చెందిన 5మంది రైతులు భూసమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు సత్యదీప్, నాగన్న, సర్వేయర్ అతీఫ్, వీఆర్వోలు ప్రవీణ్, సాయిబాబా, బాలకృష్ణ, చంద్రశేఖర్‌నాయుడు, ఈశ్వరయ్య, సర్వేయర్లు బాలుడు, కిషోర్ పాల్గొన్నారు.

మహానంది: రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహసీల్దార్ రమాదేవి తెలిపారు. గాజులపల్లె రైల్వేస్టేషన్ గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట సుబ్బారావు, వీఆర్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండలంలోని పిన్నాపురం గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ రత్నరాధిక రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి వినతులు స్వీకరించారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మనోహర్, ప్రజాప్రతినిధులు, వీఆర్వోలు, సర్వేయర్‌లు పాల్గొన్నారు.

మహానందిలో విద్యార్థుల సందడి



మహానందిలో విద్యార్థులు

మహానంది: మహానందిలో శుక్రవారం భక్తుల సందడి కొనసాగింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు ప్రాంతాల భక్తులు ఆలయానికి వచ్చారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు మహానందికి చేరుకుని స్థానిక కోనేరుల్లో స్నానాలు చేస్తూ సందడిగా కనిపించారు. అనంతరం వారు కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకున్నారు. పెద్దినంది విగ్రహాన్ని తిలకించి ఆనందించారు.

మహానందీశుడి దంపతుల పల్లకీ సేవ



మహానందిలో పల్లకీసేవ దృశ్యం

మహానంది: మహానందిలో కొలువైన కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి దంపతులకు శుక్రవారం రాత్రి పల్లకీసేవ నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, ఆంజనేయశర్మ, హనుమంతుశర్మ, అర్చకులు మహేశ్వరయ్యలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు



సెమీ క్రిస్మస్ వేడుకల్లో కొవ్వొత్తులతో చిన్నారులు

పాములపాడు : మండల కేంద్రం పాములపాడు సీఎస్ఐ చర్చిలో శుక్రవారం రెవరెండ్ వేల్పుల ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యేసుక్రీస్తు జన్మదినం ప్రాముఖ్యతను వేల్పుల ప్రసాద్‌బాబు వివరించారు.

దంతాల సంరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం



విద్యార్థులకు దంతాల పరీక్ష నిర్వహిస్తున్న వైద్యులు

మహానంది: దంతాల సంరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఇండియన్ డెంటిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాయలసీమ బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ కె.కిషోర్ కుమార్ తెలిపారు. నేషనల్ డెంటిస్ట్ డే సందర్భంగా నంద్యాలకు చెందిన ప్రముఖ దంతవైద్య నిపుణులు డాక్టర్ జె. మురళీనాధరెడ్డి, డాక్టర్ వి.వరుణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మహానందిలోని వివేకానందం పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరికి టూత్‌పేస్టులు, బ్రష్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రుక్మాంగధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి

వెలుగోడు: మండలంలోని వేల్పనూరు, రేగడ గూడూరు గ్రామ సచివాలయాలను శుక్రవారం ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ ఎంఎస్ఎం, జియో టాకింగ్ సర్వేపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి సుంకన్న సిబ్బంది ఉన్నారు.